www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 1 మార్చి 2024



# వెండితెర పై మెరిసిన స్నిగ్ధ శ్రద్ధ దాస్

# వెండి తెర పై మెరిసిన స్నిగ్ధ శ్రద్ధదాస్

పాలమీగడ లాంటి అందాలని అద్ది శ్రద్ధగా సృష్టించా డేమో బ్రహ్మ తెలుగు హీరోయిన్ శ్రద్ధా దాస్ కు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. .ముంబైలో పుట్టి పెరిగిన హీరోయిన్, నటి శ్రద్ధా దాస్ తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. టాలీవుడ్ లో అనేక చిత్రాల్లో శ్రద్ధా దాస్ నటించింది. సిద్ధు ఫ్రం శ్రీకాకుళం సినిమాలో తొలిసారి తెలుగు చిత్ర సీమలో అడుగు పెట్టింది శ్రద్ధా దాస్ ఆమె బాల్యం, విద్యాభ్యాసమంతా ముంబైలోనే సాగింది. చిన్నతనం నుంచే నటనపై మక్కువ కలిగి ఉండేది. తన గ్రాడ్యుయేషన్ పూర్తి కాగానే నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వర్క్ షాప్స్ కు అటెండ్ అయ్యేది.తెలుగులో తొలి సినిమా చేయగానే వరుసగా అవకాశాలు ఆమెకు దక్కాయి. డైరీ, అధినేత, ఆర్య 2 చిత్రాల్లో శ్రద్ధ నటించింది. కొన్ని చిత్రాల్లో చిన్న పాత్రలైనా కూడా నటించేందుకు ఒప్పుకొని మెప్పించింది. హీరోయిన్ గా మాత్రమే చేయాలనే నిబంధన పెట్టుకోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుంది.. తెలుగుతో పాటు కన్నడ, బెంగాలీ, హిందీ మూవీల్లో సుమారు 30 సినిమాల్లో శ్రద్ధ నటించింది.

అల్లు అర్జున్ఆర్య 2 సినిమాతో పాపులారిటీ సంపాదించుకుంది మోస్ట్బ్యూటిఫుల్హీరోయిన్శ్రద్ధా దాస్. అయితే తెలుగు ప్రేక్షకులకు మాత్రం అల్లరి సిద్ధు ఫ్రం శ్రీకాకుళం మూవీతో పరిచయమైంది. తర్వాత డార్లింగ్, నాగవల్లి, పీఎస్వీ గరుడ వేగ వంటి ఎన్నో సినిమాల్లో మెరిసింది

పాత్రికేయ రంగంలో డిగ్రీ.. 1987 మార్చి 4న ముంబైలో జన్మించింది శ్రద్ధా దాస్. తండ్రి వ్యాపారవేత్త కాగా పురులియా నుంచి ముంబైకి వచ్చి స్థిరపడ్డారు. అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసిన శ్రద్ధా దాస్ ముంబై విశ్వవిద్యాలయం నంచి పాత్రికేయ రంగంలో డిగ్రీ పట్టా పొందింది.

2008లో విడుదలైన అల్లరి నరేష్ నటించిన సిద్ధు ఫ్రం శ్రీకాకుళం సినిమాతో టాలీవుడ్కు ఎంట్రీ ఇచ్చింది ఈ ముంబై భామ. ఈ సినిమాలో మంజరి ఫడ్నవీస్తో పాటు మరో హీరోయిన్గా నటించింది. శాంతి పాత్రలో.. తర్వాత 2009లో రిలీజైన స్టైలిష్ స్టార్అల్లు అర్జున్, క్రియేటివ్డైరెక్టర్సుకుమార్కాంబోలో రెండోసారి వచ్చిన చిత్రం ఆర్య 2. ఇందులో శాంతి పాత్రలో నటించిన శ్రద్ధా దాస్గ్లామర్తో ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే తెలుగులో పాపులారిటీ సంపాదించుకుంది. 40 సినిమాల్లో.. అనంతరం డార్లింగ్, నాగవల్లి, మరో చరిత్ర, ముగ్గురు, మొగుడు, రేయ్, డిక్టేటర్, గుంటూర్ టాకీస్, పీఎస్వీ గరుడ వేగ, ఏక్మినీ కథ వంటి తదితర చిత్రాలలో నటించింది. మొత్తంగా తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో కలిపి సుమారు 40 సినిమాల్లో నటించి తన గ్లామరేంటో చూపించింది.

యమునా తీరం సంధ్యా రాగం నిలువగనే తేనెల్లో పూదారి ఎన్నెల్లో గోదారి వెంరంవులతో ఆందగా లేనా ఆంటూ తెలుగు ప్రేక్షకులను ప్రశ్నించి హోమ్లీ హీరోయిన్ అనిపించుకున్న హీరోయిన్. తెలుగు సినిమాలో అందరూ హీరోయిన్లు లా కాకుండా.. కమలిని ముఖర్జీ ఇండస్ట్రీలో ఇన్నోసెంట్ హీరోయిన్ గా ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. క్లాసిక్ మూవీస్ తో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇండస్ట్రీలో ఉన్నంత వరకూ ఇలాంటి సినిమాలనే చేసింది. ఆనంద్ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కమలినీ ముఖర్జీ. తమిళం, మలయాళం, హిందీ, కన్నడ సినిమాల్లో తనదైన నటనా శైలితో ప్రేక్షకులను, అభిమానులను ఇట్టే కట్టిపడేస్తోన్న కమలిని ముఖర్జీకి తెలుగులో గమ్యం, హ్యాపీడేస్ చిత్రాలు మంచి గుర్తింపును సంపాదించిపెట్టాయి. శేఖర్ కమ్ముల హ్యాపీడేస్ చిత్రంలో లెక్చరర్గా అభిమానుల మనస్సును కొల్లగొట్టిన కమలిని ముఖర్జీ, గమ్యం చిత్రంలో కథానాయికగా మాస్ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది.

పాఠశాల, కళాశాలల్లో పలు స్టేజ్ షోలు చేసిన కమలిని ముఖర్జీ 2004వ సంవత్సరంలో నటిగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హోమ్లీ పాత్రలతో అభిమానులను ఆకర్షిస్తోన్న కమలిని ముఖర్జీకి నేడు పుట్టినరోజు (మార్చి 4). ఆనంద్ తర్వాత మీనాక్షి, స్టైల్, గోదావరి, క్లాస్మేట్స్, పెళ్లైంది కానీ.., హ్యాపీడేస్, గమ్యం, జల్సా, బ్రహ్మానందం డ్రామా కంపెనీ, గోపి గోపిక గోదావరి వంటి చిత్రాల్లో కమలిని నటించింది. ఇందులో 2008లో మెగా హిట్ అయిన గమ్యం సినిమాకు నంది అవార్డు లభించింది. తమిళ అగ్రహీరో, పద్మభూషణ్ కమల్ హాసన్ సరసన వేట్టైయాడు విలైయాడు (తెలుగులో రాఘవ)లో కమలిని ముఖర్జీ నటించింది కెరియర్ ముగుస్తుంది అనుకున్న సమయంలో కమలిని తన ఇద్దరు సోదరులతో కలిసి మిర్రర్ పేరుతో ఒక యూట్యూబ్ ఛానల్ ను స్టార్ట్ చేసింది కమిలిని అంతే కాదు తనకు ఎంతో ఇష్టమైన బేకింగ్ బిజినెస్ లోకి కూడా అడుగుపెట్టింది కమలిని ముఖర్జీ. బేకింగ్ అంటే కమలినికి చాలా ఇష్టం. అందుకే వరల్డ్ ఫేమస్ కేక్

**మార్చి 4న శ్రద్ధాదాస్ పుట్టినరోజు**







బేకింగ్ టెక్నిక్స్ నేర్చుకుని మరీ.. ఇండియాలో పరిచయం చేస్తున్నారట. ఇలా ఇండస్ట్రీకి దూరం అయిన కమలిని ముఖర్జీ... బిజినెస్ లతో ముందుకెళ్తోంది. ఖర్ కమ్ముల ఈ అమ్మడును చూసి ఆనంద్ సినిమాలో అవకాశం ఇచ్చాడు. ఈ సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు రావడంతో పాటు.. టాలీవుడ్ లో మొదటి సినిమాతోనే నంది అవార్డు కూడా దక్కించుకుంది బ్యూటీ. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ,హిందీ, బెంగాలీ భాషల్లో కూడా సినిమాలు చేసింది బ్యూటీ. . ఇక తెలుగులో చివరిగా రామ్ చరణ్ నటించిన గోవిందుడు అందరివాడే సినిమాలో చేసింది. సూర్య చిత్ర ఆందిస్తోంది జన్మదినోత్సవ శుభాకాంక్షలు

శ్రీధర్ వాడవల్లి – హైదరాబాద్

# జర్నలిస్ట్‌గా శ్రద్ధాదాస్

శ్రద్ధ దాస్ పుట్టినరోజు మార్చి 4

పాలమీగడ లాంటి అందాలని అద్ది శ్రద్ధగా సృ ష్టించాదేమో బ్రహ్మ తెలుగు హీరోయిన్ శ్రద్ధా దాస్ కు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు..ముంబైలో పుట్టి పెరిగిన హీరోయిన్, నటి (శ్రద్ధా దాస్) తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. టాలీవుడ్ లో అనేక చిత్రాల్లో శ్రద్ధా దాస్ నటించింది. సిద్ధు ఫ్రం శ్రీకాకుళం సినిమాలో తొలిసారి తెలుగు చిత్ర సీమలో అడుగు పెట్టింది శ్రద్ధా దాస్ ఆమె బాల్యం, విద్యాభ్యాసమంతా ముంబైలోనే సాగింది. చిన్నతనం నుంచే నటనపై మక్కువ కలిగి ఉండేది. తన గ్రాడ్యుయేషన్ పూర్తి కాగానే నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వర్క్ షాప్స్ కు అటెండ్ అయ్యేది.తెలుగులో తొలి సినిమా చేయగానే వరుసగా అవకాశాలు ఆమెకు దక్కాయి. డైరీ, అధినేత, ఆర్య 2 చిత్రాల్లో శ్రద్ధ నటించింది. కొన్ని చిత్రాల్లో చిన్న పాత్రలైనా కూడా నటించేందుకు ఒప్పుకొని మెప్పించింది. హీరోయిన్ గా మాత్రమే చేయాలనే నిబంధన పెట్టుకోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుంది.. తెలుగుతో పాటు కన్నడ, బెంగాలీ, హిందీ మూవీల్లో సుమారు 30 సినిమాల్లో శ్రద్ధ నటించింది.



అల్లు అర్జున్ఆర్య 2 సినిమాతో పాపులారిటీ సంపాదించుకుంది మోస్ట్వాంటె డ్ఫుల్హీరోయిన్శ్రద్ధా దాస్. అయితే తెలుగు ప్రేక్షకులకు మాత్రం అల్లరి నరేష్సిద్ధు



ఫ్రమ్శ్రీకాకులం మూవీతో పరిచయమైంది. తర్వాత డార్లింగ్, నాగవల్లి, పీఎస్వీ గరుడ వేగ వంటి ఎన్నో సినిమాల్లో మెరిసింది

పాత్రికేయ రంగంలో డిగ్రీ.. 1987 మార్చి 4న ముంబైలో జన్మించింది శ్రద్ధా దాస్. తండ్రి వ్యాపారవేత్త కాగా పురులియా నుంచి ముంబైకి వచ్చి స్థిరపడ్డారు. అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసిన శ్రద్ధా దాస్ముంబై విశ్వవిద్యాలయం నంచి పాత్రికేయ రంగంలో డిగ్రీ పట్టా పొందింది.

2008లో విడుదలైన అల్లరి నరేష్ నటించిన సిద్ధు ఫ్రమ్శ్రీకాకులం సినిమాతో టాలీవుడ్కు ఎంట్రీ ఇచ్చింది ఈ ముంబై భామ. ఈ సినిమాలో మంజరి ఫడ్నవీస్తో పాటు మరో హీరోయిన్గా నటించింది. శాంతి పాత్రలో.. తర్వాత 2009లో రిలీజైన స్టైలిష్ స్టార్అల్లు అ ం ˊ ు జ న ˉ , క్రియేటివ్డైరెక్టర్సుకుమార్కాంబోలో రెండోసారి వచ్చిన చిత్రం ఆర్య 2. ఇందులో శాంతి పాత్రలో నటించిన శ్రద్ధా దాస్గ్లామర్తో ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే తెలుగులో పాపులారిటీ సంపాదించుకుంది.

40 సినిమాల్లో.. అనంతరం డార్లింగ్, నాగవల్లి, మరో చరిత్ర, ముగ్గురు, మొగుడు, రేయ్, డిక్టేటర్, గుంటూర్ టాకీస్, పీఎస్వీ గరుడ వేగ, ఏక్మినీ కథ వంటి తదితర చిత్రాలలో నటించింది. మొత్తంగా తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో కలిపి సుమారు 40 సినిమాల్లో నటించి తన గ్లామరేంటో చూపించింది.



సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 1 మార్చి 2024

# ప్రభాస్ పవర్‌ఫుల్ లైనప్...మూడేళ్ళలో సినిమాలు

**నెంబర్ వన్ పాన్ ఇండియా స్టార్ గా చక్రం తిప్పుతున్న ప్రభాస్ ప్రస్తుతం పవర్ఫుల్ సినిమాలతో సిద్ధమవుతున్నాడు. గతంలో ఎప్పుడూ లేనంత బిజీగా షూటింగ్స్ లో పాల్గొంటున్న ప్రభాస్ తో ఇప్పుడు సినిమా చేయాలని అనుకునే వారికి డేట్స్ అంత త్వరగా దొరికే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే ప్రభాస్ మూడేళ్ల వరకు బిజీగా ఉండేలా సినిమాలను సెట్ చేసుకున్నాడు. దాదావు 6 సినిమాలు ఇప్పుడు లైన్ లో ఉన్నాయి.**



మరికొన్ని చర్చల దశలో ఉండగా వాటిపై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక ప్రస్తుతం ప్రభాస్ లైన్ లో పెట్టిన సినిమాల వివరాల్లోకి వెళితే.. నెక్ట్స అయితే కల్కి మొదటి భాగం రాబోతోంది. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను వైజయంతి మూవీస్ 500 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ సినిమా పాన్ వరల్డ్ రేంజ్ లో విడుదల చేయాలని అనుకుంటున్నారు.

ఇక లిస్టులో మారుతీ దర్శకత్వంలో రాజాసాబ్ అనే సినిమా కూడా ఉంది. ఈ సినిమా సైలెంట్ గా షూటింగ్ స్టార్ట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇదే ఏడాది చివర్లో విడుదల చేయాలని ఆలోచనతో ఉన్నారు. రాజాసాబ్ సినిమా కామెడీ హారర్ బ్యాక్ డ్రాప్ లో రాబోతోంది. ఇక ఆ తరువాత రాబోయే స్పిరిట్ పై అంచనాలు ఇప్పటికే ఒక రేంజ్ లో ఉన్నాయి.



యానిమల్ సినిమాతో వండర్స్ క్రియేట్ చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరపైకి తీసుకురాబోతున్న ఈ సినిమాలో ప్రభాస్ పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. మొదటిసారి పోలీస్ పాత్రలో ఏ విధంగా కనిపిస్తాడా అని ఫ్యాన్స్ అందరూ కూడా ఎంతో ఆత్రూఎతగా ఎదురుచూస్తూ ఉన్నారు. ఇక సలార్ సెకండ్ పార్ట్ షూటింగ్ కూడా త్వరలోనే మొదలవుతుంది అని ఆ మధ్య కొన్ని గాసిప్స్ అయితే వచ్చాయి. ఈ ప్రాజెక్టును ప్రభాస్ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆలోచనతో ఉన్నాడు.

దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే సెకండ్ పార్ట్ కు సంబంధించిన కొన్ని ఎపిసోడ్స్ కూడా షూట్ చేశాడు. అలాగే సీతారామం దర్శకుడు హను రాఘవపూడి తో కూడా ప్రభాస్ ఒక సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్టుపై అఫీషియల్ గా క్లారిటీ ఇవ్వకపోయినప్పటికీ బ్యాగ్రౌండ్ లో మాత్రం వర్క్ జరుగుతూనే ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా వార్ బ్యాక్ డ్రాప్ లో లవ్ స్టోరీగా తెరపైకి రానుంది.

మరోవైపు కల్కి 2898 పార్ట్ 2 కూడా రానుంది. ఫస్ట్ పార్ట్ విడుదలైన తరువాత మిగతా సినిమాలతో బిజీ కాబోతున్న ప్రభాస్ ఏడాది అనంతరం రెండో భాగంకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేయనున్నాడు. ఈ విధంగా ప్రభాస్ వచ్చే మూడేళ్ళ వరకు మొత్తంగా ప్రస్తుతానికి ఆరు సినిమాలను లైన్లో పెట్టాడు. మరి ఈ సినిమాలు అనుకున్న సమయానికి పూర్తవుతాయో లేదో.



సూర్య చిత్ర
శుక్రవారం 1 మార్చి 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు






## ప్రపంచం మొత్తం చూసేలా

మలయాళంలో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కి సూపర్ హిట్ అయిన దృశ్యం సినిమాకు క్రేజ్ ఏ రేంజ్ లో ఉందొ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీనికి సీక్వెల్ కూడా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ దృశ్యం మూవీ ఇప్పటి వరకు ఏడు భాషలలో రీమేక్ అయ్యింది. నేపాలీలో కూడా ఈ చిత్రాన్ని రీమేక్ చేశారు. ఇదిలా ఉంటే ఆ మధ్యకాలంలో కొరియన్ భాషలో కూడా దృశ్యం మూవీ రీమేక్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో కొరియన్ భాషలో రీమేక్ అయిన మొదటి ఇండియన్ సినిమాగా దృశ్యం రికార్డ్ సృష్టించింది. ఇప్పుడు మరో న్యూస్ తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా అందరూ చూసేలా హాలీవుడ్ లో కూడా రీమేక్ చేయబోతున్నారంట. బిగ్ ప్రొడక్షన్ హౌస్ పనోరమా స్టూడియోస్ ఈ మూవీ హాలీవుడ్ రీమేక్ రైట్స్ ని సొంతం చేసుకుంది. నిర్మాణ సంస్థ తాజాగా హాలీవుడ్ లో తెరకెక్కించనున్నట్లు ప్రకటించారు. జిల్లనిపిస్తున్న కేతిక అందాలు గల్ఫ్ స్ట్రీమ్ మరియు జోట్ ఫిల్మ్స్ వారితో కలిపి దృశ్యం చిత్రాన్ని హాలీవుడ్ లో రీమేక్ చేయబోతున్నారని నిర్మాత అఫీషియల్ గా ఎనౌన్స్ చేశారు. కొరియన్ భాషలో కూడా పనోరమా స్టూడియోస్ బ్యానర్ మీదనే రీమేక్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ఎవరు నటిస్తారు అనేది త్వరలో నిర్ణయించనున్నట్లు క్లారిటీ ఇచ్చారు. హాలీవుడ్ లో రీమేక్ అవుతోంది. ఇప్పటి వరకు 10 ఇండియన్ సినిమాలు హాలీవుడ్ లో అఫీషియల్‌గా రీమేక్ అయ్యాయి. వాటిలో ఎస్.వి కృష్ణారెడ్డి దర్శకత్వంలో శ్రీకాంత్, రమ్యకృష్ణ జంటగా నటించిన ఆహ్వానం కూడా ఉంది. డివోర్స్ ఇన్విటేషన్ టైటిల్ తో రీమేక్ అయిన ఈ చిత్రానికి ఎస్.వి కృష్ణారెడ్డి దర్శకత్వం వహించడం విశేషం. అలాగే కమల్ హాసన్ నటించిన అభయ్ మూవీ కిల్ బిల్ గా హాలీవుడ్ లో రీమేక్ అయ్యింది. ఇప్పుడు దృశ్యంతో మలయాళీ చిత్రం హాలీవుడ్ లో రీమేక్ అవుతూ ఉండటం విశేషం. దృశ్యం ఫ్రాంచైజ్‌ని జీతూ జోసెఫ్ ఇంకా కొనసాగించే ఆలోచనలో ఉన్నట్లు గతంలో ప్రకటించారు. ఇప్పటికే దృశ్యం, దృశ్యం 2 ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ అయ్యాయి. దృశ్యం 3 కూడా ఉండే అవకాశం ఉంది. మరి ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు ఎనౌన్స్ చేస్తారనేది చూడాలి.

## మీడియా వినోద రంగంలో అతిపెద్ద సంస్థ!




భారత్ లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తున్నట్లు రిలయన్స్- వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పంద పత్రాలపై సంతకాలు పూర్తయ్యాయి. ఈ రెండు సంస్థల మీడియా వ్యాపారాల విలీనంతో 70 వేల కోట్ల విలువైన సంస్థ అవతరించే అవకాశం ఉంది. పలు భాషల్లో 120 టీవీ ఛానెళ్లు..రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ లు..దేశ వ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. జిల్లనిపిస్తున్న కేతిక అందాలు ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని ఇరు సంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ 70,352 కోట్లగా ఉండొచ్చని పేర్కొంది. ఈ సంస్థకు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మెన్ ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ –డిస్నీ మాజి అధికారి చైర్ పర్సన్ గా ఉంటారు. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్ 16.34 శాతం.. అనుబంధ సంస్థ వయోకామ్ 46.82 శాతం కలిపి మొత్తంగా 63.16 శాతం, డీస్నీకి 36.84 శాతం వాటా ఉంటాయి. అలాగే సోనీ- నెట్ ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీ పడేందుకు విలీనానంతర సంస్థల్లో 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది. ఈ విలీన ప్రతిపాదనకు నియంత్రణ సంస్థలు..వాటా దార్లతో పాటు ఇతరత్రా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. – గీత ఆర్ట్స నుంచి కుర్ర హీరోకి బర్త్ డే గిఫ్ట్.. అదిరింది! ఇవన్నీ లభిస్తే 2024 చివరి త్రైమాసికంలో లేదా 2025 మొదటి త్రైమాసికంలో ఈ లావాదేవీ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉంది. భారత్ లో ఎలిఫెంటా హౌస్ బ్రాండ్ పై పానీయాల తయారీ–మార్కెటింగ్- పంపిణీ–విక్రయాల నిమిత్తం శ్రీలంక సంస్థ ఎలిఫెంటా హౌస్ తో రిలయన్స్ కన్జూమర్ ప్రోడక్ట్ ఒప్పందం చేసుకుంది.

# శ్రీరంజని




శ్రీరంజని (సీనియర్)గా ప్రసిద్ధి చెందిన మంగళగిరి శ్రీరంజని తెలుగు నటీమణులలో మొదటి నాయక. ఈమె జననం 1906. ఈవిడ మరో ప్రముఖ నటి శ్రీరంజని (జూనియర్)కు అక్క మరియు దర్శకుడు ఎం.మల్లికార్జునరావుకు తల్లి. 1906 లో గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట మండలంలోని మురికిపూడి గ్రామంలో జన్మించిన ఈమె 1920, 1930లలో గ్రామోఫోన్ కంపెనీ ఆఫ్ ఇండియా వారు విడుదలచేసిన నాటకాలను రికార్డులలో గాయనిగా తన ప్రైవేటు గీతాల ద్వారా ప్రసిద్ధి పొందారు.

శ్రీరంజని చిత్రాలలో నటించకముందు పౌరాణిక నాటకాలలో అభిమన్యుడు, సత్యవంతుడు, కృాఎష్ణుడు వంటి పురుష పాత్రలు వేసేవారు. ఆవిడ కృాఎష్ణ విలాస నాటక సమాజం లో సభ్యురాలుగా ఉండేవారు.

శ్రీరంజని బెజవాడ హనుమాన్ దాసు గారి దగ్గర సంగీతం నేర్చుకుంది. మహాకవి కాళిదాసు (1960), ప్రమీలార్జునీయం (1965) వంటి చిత్రాల నిర్మాత కె.నాగమణి గారు కూడా హనుమాన్దాసు గారి దగ్గరే హార్మోనియం నేర్చుకున్నారు. శ్రీరంజని నాటకాలలో నటిస్తున్నప్పుడు నాగుమణి గారు హార్మోనియం వాయించేవారు. పరిచమయిన కొన్నాళ్ళకి వారిద్దరు



భార్యాభర్తలయ్యారు. వారికి ఇద్దరు పిల్లలు కలిగారు. శ్రీరంజని తను చనిపోయేముందు పిల్లల సంరక్షణార్థం తన భర్తను తన చెల్లెలు మహాలక్ష్మిని పెళ్ళి చేసుకోమని చెప్పారు. తర్వాత ఆమె పేరును కూడా శ్రీరంజనిగా మార్చారు. ఆవిడ శ్రీరంజని జూనియర్ గా ప్రసిద్ధి పొందారు, అందువలనే శ్రీరంజనికి సీనియర్ శ్రీరంజని అని పేరు వచ్చింది.

## రంగస్థల జీవితం

శ్రీరంజని మేనత్తలు నాట్యము చేసేవారు, పాడేవారు. శ్రీరంజనికి ఉత్సాహం కలిగి వారిదగ్గరే ప్రాథమిక పాఠాలు నేర్చుకుంది. రాధాకృాఎష్ణ, శశిరేఖాపరిణయం, సావిత్రి, కనకతార, ఉషాపరిణయం మొదలైన నాటకాలు శ్రీరంజనికి పేరు తెచ్చాయి. అవసరాన్ని బట్టి ఆవిడ నాటకాలలో మగవేషాన్నీ వేసేది. శశిరేఖాపరిణయంలో శశిరేఖ వేసేది, అభిమన్యుడు వేసేది, రాధాకృాఎష్ణలో రాధ, కృాఎష్ణ రెండూ పాత్రలు వేసేది. ఆమెది మంచి గాత్రమని హెచ్.ఎమ్.వి. గ్రామఫోను సంస్థ ఆమెతో ఒప్పందం కుదుర్చుకుని ఎన్నో గ్రామఫోను రికార్డులలో పాడించింది.

శ్రీరంజనికి ప్రయత్నం లేకుండానే సినిమాలో నటించడానికి అవకాశం వచ్చింది. హెచ్.ఎమ్.వి వారు రిహార్సల్సుకని శ్రీరంజనిని బెజవాడ తీసుకువెళ్ళారు. ఆ సమయంలో సి.పుల్లయ్య గారు లవకుశ చిత్రం ఆరంభించడానికి నటులకోసం వెతుకుతున్నారు. ఆ చిత్రంలో శ్రీరామునికి పాత్రకి పారుపల్లి సుబారావునీ, వాల్మీకి పాత్రకి పారుపల్లి సత్యనారాయణనీ నిర్ణయించగా వారి ద్వారా శ్రీరంజని గురించి తెలుసుకున్నారు. అలా శ్రీరంజనికి సీతపాత్ర ఖరారు అయ్యింది. శ్రీరంజని, నాగుమణి ముందు గ్రామఫోను రికార్డింగు నిమిత్తం బెంగళూరు వెళ్ళి అక్కడి నుండి లవకుశ షూటింగ్ కోసం కలకత్తా వెళ్ళారు. లవకుశతో శ్రీరంజనికి శోకపాత్రలే ఎక్కువ వచ్చాయి. మాయాబజార్ (1936)లో సుభద్ర, సతీ తులసి (1937)లో పార్వతి, సారంగధర (1937)లో రత్నాంగి, చిత్రనళీయం (1938)లో దమయంతి, శ్రీకృాఎష్ణలీలలు (1935)లో దేవకి, నరనారాయణ (1937)లో గయుని భార్య, మార్కండేయ (1938)లో మరుద్వతి, వరవిక్రయం (1939)లో భ్రమరాంబ ఆమెకు లభించిన ముఖ్య పాత్రలు. ఈ తొమ్మిది చిత్రాలే శ్రీరంజని నటించిన చిత్రాలు. వీటిలో వరవిక్రయం ఒక్కటే సాంఘికం మిగాతావన్నీ పౌరాణిక చిత్రాలే. ఈ తొమ్మిది చిత్రాల తోనే ఆవిడ మేటితారగా ఎదిగారు. ఆవిడ సినిమాలలోకి వచ్చిన తర్వాత కూడా నాటకాలలో నటించడం మానలేదు. పాట, పద్యం మాత్రమేకాకుండా హావభావాలు ప్రకటించడంలోనూ శ్రీరంజనికి మంచి పేరుండేది. ఆమెది చక్కటి ఉచ్చారణ అని, చక్కని భాష అనీ ప్రేక్షకులు చెప్పుకునేవారు. శ్రీరంజని చివరి చిత్రం వరవిక్రయము (1939)

నాటకాలలో నటించినవారికంటే చలనచిత్రాలలో నటించిన వారికే ఆకర్షణ ఎక్కువ. రంగస్థలం నుండి చలనచిత్రరంగంలోకి ప్రవేశించిన సి.ఎస్.ఆర్, గగ్గయ్య, కన్నాంబ వంటి వారితోటే ప్రేక్షకాదరణ మొదలైంది. ఐతే ఆరాధన, అభిమానం మాత్రం శ్రీరంజనితోనే మొదలయ్యాయి. తెలుగులో మొదటి బాక్సాఆఫీసు చిత్రంగా చెప్పుకోవలసిన లవకుశ (1934) లో శ్రీరంజని సీత పాత్ర ధరించింది. సినిమాతో పాటు శ్రీరంజనికీ ప్రేక్షకాదరణ లభించింది. ఆ చిత్రంలో సీతాదేవి కష్టాలను చూసి ప్రేక్షకులు కన్నీళ్ళ పర్యంతమయ్యేవారు, సాక్షాత్తు సీతమ్మే తెరమీదకి దిగివచ్చినట్టు నమ్మేవారు. శ్రీరంజనికి ఇదే తొలి చిత్రం అంతకుముందు రంగస్థలనటి. ఈవిధంగా తొలి చిత్రంతోనే గ్లామరు, ఆరాధన సంపాదించుకున్న మొదటి నటి శ్రీరంజని.



లవకుశ విజయవంతంగా ప్రదర్శితమవుతున్న రోజుల్లో ఆమేకు అనేక చోట్ల సన్మానాలు జరిగాయి. ప్రజలు శ్రీరంజనికి పసువుకుంకుమలు ఇచ్చి నమస్కారాలు పెట్టేవారు, కొందరు పాదనమస్కారాలు చేసి చీరిచ్చేవారు. సొంతవూరులో ఇంట్లో ఉన్నప్పుడు కూడా ఆమెను అభిమానులు వెళ్ళి గుడి దేవతను ఆరాధించినట్టు, పళ్ళు, పువ్వులు, పాలు ఇచ్చి దండాలు పెట్టేవారు.

మద్రాసులోని క్రౌన్టాకీసులో లవకుశ శతదినోత్సవం జరిగింది, ఆ ఉత్సవంలో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, మద్రాసు గవర్నరు, జైపూర్ మహారాజావారు పాల్గొని చిత్రాన్ని, దర్శకుడు సి.పుల్లయ్యని, నటవర్గాన్ని ప్రసంసించారు. ఆ సందర్భంలో శ్రీరంజనికి స్వర్ణపతకం బహుకరించారు.



1939 సంవత్సరంలో క్యాన్సర్ వ్యాధి బారిన పడిన శ్రీరంజని అదే సంవత్సరం తన స్వగ్రామంలో పరమపదించారు. అప్పుడు ఆమె వయసు కెవలం 33. ఆమె మరణవార్తకి పత్రికలు ప్రాముఖ్యం ఇచ్చి చిన్న వయస్సులోనే పెద్ద తార రాలిపోయిందంటూ రాశాయి. సీతాదేవిగా శ్రీరంజనిని చూసి కన్నీళ్ళు పెట్టుకున్న ప్రేక్షకులు ఆమె మరణవార్త విని మరింత శోకించారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# ఈ బ్యూటీ ఎన్నాకెన్నాళ్ళకు



ప్రగ్యా జైశ్వాల్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'మిర్చి లాంటి కుర్రాడు' నుంచి 'సన్నాఫ్ ఇండియా' వరకూ పడతా లేస్తా సినిమాలు చేసింది. అంతకు ముందే కోలీవుడ్ లో ఎంట్రీ.. ఆ తర్వాత బాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. ఈ రెండు భాషలకంటే బెటర్ గా తెలుగు లోనే సినిమాలు చేసింది. ఇక్కడ కూడా కెరీర్ చరమాంకానికి చేరుకోవడం తో పాటు తమిళ్..హిందీ భాషల్లో కూడా అవకాశాలు రాకపోవడంతో ఇక పరిశ్రమ నుంచి ఎగ్జిట్ అవ్వాల్సిందే అన్న విమర్శలు ఎదుర్కుంది. ఆర్ట్స్ నుంచి కుర్ర హీరోకి బర్త్ డే గిఫ్ట్.. అదిరింది! కానీ ప్రగ్యా మాత్రం ప్రయత్నాలు ఏనాడు ఆపలేదు. అభిమానులకు నిరంతరం ఇన్ స్టా ద్వారా టచ్ లో నే ఉంది. హాట్ ఫోటోలతో అలరించే ప్రయత్నంలో కొంత వరకూ సక్సెస్ అయింది. అవకాశాలు లేవు అనే మాట తప్పు! అభిమానుల్లోనే ఉన్నాను అనే పాజిటివ్ సైన్ తో ముందుకెళ్లింది. అనుకున్నట్లుగానే తన తొమ్మిదేళ్ల క్రితం నాటి కల నిజమయ్యే మరో అవకాశం అందుకుంది. అవును అమ్మడికి మళ్లీ బాలీవుడ్ నుంచి పిలిచి అవకాశం ఇచ్చింది. అక్షయ్ కుమార్ ..తాప్సీ ..వాణీ కపూర్ నటిస్తోన్న 'ఖేల్ ఖేల్ మే' చిత్రంలో ప్రగ్యా అవకాశం అందుకుంది. ఇందులో అమ్మడు ఓ కీలక పాత్ర పోషిస్తుందిట. అక్షయ్ కుమార్ తో పోటా పోటీ సన్నివేశాలున్నాయట. ఈ చిత్రాన్ని ముదస్సర్ అజీజ్ తెరకెక్కిస్తున్నాడు. ఇది ఇటాలియన్ సినిమా కి రీమేక్ గా రూపొందుతుంది. ఒకప్పుడు హీరో ఇంటి గేటు ముందు.. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఉదయ్ పూర్ లో జరుగుతుంది. త్వరలోనే ప్రగ్యాజైశ్వాల్ షూట్ లో జాయిన్ కానుందిట. ప్రగ్యా రెండవ సినిమా బాలీవుడ్ లోనే చేసింది. అదే 'టిటూ ఎంబీఏ'. అందులో నిశాంత్ దాహియాకి జోడీగా నటించింది. అమిత్ వాత్స్ దర్శకత్వం వహించిన చిత్రమిది. ఇది బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం సాధించలేదు. ఆ తర్వాత ప్రగ్యాకి హిందీలో మరో అవకాశం రావడానికి తొమ్మిదేళ్లు పట్టింది.

# రెండేళ్ళ గ్యాప్ అనంతరం




గోవా బ్యూటీ ఇలియానికి–టాలీవుడ్కి సంబంధాలు ఎప్పుడో తెగిపోయాయి. అమ్మడు బాలీవుడ్ కి వెళ్లిన దగ్గర నుంచి అక్కడే కెరీర్ ని నిర్దేశించుకుని ముందుకెళ్లింది. అక్కడా కొన్నాళ్ల పాటు నటిగా సత్తా చాటింది. అయితే అక్కడా అవకాశాలు సన్నగిల్లినా సమయంలో మళ్లీ టాలీవుడ్ అమర్ అక్బర్ ఆంటోనీ రూపంలో మరో అవకాశం ఇచ్చింది. కానీ ఆసినిమా వైఫల్యంతో ఇలియానా పేరు వైరల్ అవ్వలేదు.

వచ్చింది..వెళ్లింది అనే మాట తప్ప ఇలియానా బ్రాండ్ ఇమేజ్ ఎక్కడా కనిపించలేదు. దీంతో ఇలియానా క్రేజ్ తగ్గిన మాట వాస్తవమే అన్న సంగతి అర్ధమైంది. అప్పటి నుంచి మళ్లీ హిందీ ప్రాజెక్ట్ ల్లోనే బిజీ అయిం ది. ఈ క్రమంలో పెళ్లి కాకుండానే తల్లి అవ్వడం లాంటి విమర్శలు తీవ్ర స్థాయిలో ఎదుర్కుంది. దీంతో అవకాశాలకు దూరమైంది. విమర్శలతోనే అవకాశాలు కోల్పోయిందా? అన్న సందేహం సైతం తెరపైకి వచ్చింది. అమ్మడు హిందీలో సినిమాలు చేసి మూడేళ్లు దాటింది. చివరిగా 2021 లో ది బిగ్ బల్ అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత మ్యాకప్ కి పూర్తిగా దూరమైంది. సోషల్ మీడియాలో అభిమానులకు ఫోటోలతో టచ్ ల ఉండటం తప్ప సినిమాల్లో కనిపించింది లేదు. అయితే మళ్లి ఇలా సైలెంట్ గా సర్ ప్రైజ్ చేస్తుంది అన్న సంగతి మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. కొత్త ఏడాదిలో ఏకండా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది.'దు ఔర్ దు ప్యార్' అనే సినిమాతో పాటు 'తేరా క్యాహో లఫ్లీ' అనే చిత్రంలో నటిస్తుంది. ఇందులో 'దు ఔర్ దు ప్యార్ 'అనే సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి. 'తేరా క్యా హూ లఫ్లీ' చిత్రీకరణ తుది దశలో ఉంది. ఈ రెండు సినిమాలు ఇదే ఏడాది రిలీజ్ కానున్నాయి. ఈసినిమాలు విజయం సాధిస్తే ఇలియానా మళ్లీ ఫామ్ లో కి వచ్చేస్తుంది అన్న ధీమాలో అభిమానులున్నారు.

పాన్ ఇండియా లెవెల్ లో వసూళ్ల హంగామా సృష్టించిన పుష్ప సినిమా సెకండ్ పార్ట్ కోసం ఫ్యాన్స్ అంతా కూడా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పుష్ప రాజ్ క్యారెక్టరైజేషన్ బాలీవుడ్ ఆడియన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. అందుకే పుష్ప 2 పై అక్కడ ప్రేక్షకులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. పుష్ప 2 లో శ్రీ వల్లిగా ర్ష్మిక మరోసారి తన ప్రతిభ చాటనుంది. సినిమాలో ఆమె పాత్ర త్వరగానే ఎండ్ అవుతుందని తెలుస్తుంది. సినిమాలో మరో హీరోయిన్ ఉంటుందని తెలుస్తుండగా అది ఎవరన్నది ఇంకా క్లారిటీ రాలేదు. ఇక ఈమధ్య పుష 2 స్పెషల్ సాంగ్ మీద డిస్కషన్ నడుస్తుంది. సినిమాలో ఐటం సాంగ్ కోసం బాలీవుడ్ భామలను అడుగుతున్నారని తెలుస్తుంది. పుష్ప 1 స్పెషల్ సాంగ్ లో సమంత అదరగొట్టేసింది. ఉ అంటావా ఉ ఉ అంటావా అంటూ నేషనల్ లెవెల్ లో ఆడియన్స్ ని తన మాయలో పడేసుకుంది. ఆ సాంగ్ లో సమంత చేసిన గ్లామర్ షో కూడా సాంగ్ హిట్ కి కారణమైంది. ఔనన్న బోనీ కపూర్ పుష్ప 2 లో కూడా సమంతనే రిపీట్ చేయాలని సుకుమార్ ప్లాన్. ఖుషి తర్వాత సమంత సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే స్పెషల్ సాంగ్ కోసం సమంత దాకా వెళ్తే మాత్రం కచ్చితంగా అమ్మడు ఓకే చెప్పే ఛాన్స్ ఉంటుంది.

# పొలిటికల్ స్టేజ్ పై టాలీవుడ్ మల్టీస్టారర్



టాలీవుడ్ స్టార్ హీరోలు ఒకే స్టేజ్ పై కలిసి కనిపించడం చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. అది కూడా ఒకే స్టేజ్ పై ఇద్దరు స్టార్ హీరోలు కనిపించారు అంటే ఆయా హీరోల ఫ్యాన్స్ కి కన్నుల పండుగే. అలాంటి కన్నుల పండుగ వంటి మూమెంట్ పొలిటికల్ స్టేజ్ పై ఏర్పడింది. తాజాగా తెలుగు దేశం మరియు జనసేన పార్టీ లు కలిసి ఏర్పాటు చేసిన మీటింగ్ ఈ అరుదైన కలయికకి వేదికగా నిలిచింది. పవన్ కళ్యాణ్ మరియు బాలకృాఎష్ణ లు కలిసి ఫోటోలకు ఫోజ్ ఇవ్వడంతో పాటు ఆత్మీయ ఆలింగనం చేసుకోవడం అందరి దృాఎష్టిని ఆకర్షించారు. చిరంజీవి మరియు బాలకృాఎష్ణ లు సినిమాల పరంగా, వృాఎత్తి పరంగా నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఒకానొక సమయంలో పవన్ మరియు బాలయ్య ల మధ్య కూడా మాటల యుద్ధం జరిగింది. వాటన్నింటిని పక్కన పెట్టి ఇప్పుడు పవన్ మరియు బాలయ్య లు ఇలా ఆత్మీయ ఆలింగనం చేసుకోవడం మెగా మరియు నందమూరి ఫ్యాన్స్ కి కన్నుల విందు అనడంలో సందేహం లేదు. పొలిటికల్ స్టేజ్ పై ఇలా మల్టీ స్టారర్ పిక్ ను చూడటం చాలా ఆశ్చర్యంగా మరియు అరుదుగా అనిపిస్తోందని నెట్టింట ఆయా హీరోల ఫ్యాన్స్ మరియు రాజకీయ వర్గాల వారు మాట్లాడుకుంటూ ఉన్నారు. సోషల్ మీడియాలో బాలయ్య, పవన్ ల ఆత్మీయ ఆలింగనం ఫోటోలు మరియు కలిసి విక్టరీ సింబల్ చూపించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. గతంలో వీరిద్దరు కలిసి నటిస్తే బాగుంటుందని భావించిన వారు ఇప్పుడు ఒకే వేదిక పై కలిసి కనిపించడంతో కొంతలో కొంత అయినా తమ కోరిక నెరవేరింది అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలను సినీ వర్గాల వారు కూడా తెగ షేర్ చేస్తున్నారు.

# డ్రగ్స్ కేస్... పరారీలో క్రిష్



డ్రగ్స్ వ్యవహారం ఎక్కడ బయటపడినా అక్కడ సినీ ప్రముఖుల పేర్లు వినిపించడం మామూలు అయిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల మాట ఎత్తితే చాలు, టాలీవుడ్ తో లింక్ ఉందేమో అనే కోణంలో ఆలోచించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లేటెస్టుగా రాడియన్ బ్లూ పబ్ డ్రగ్స్ వ్యవహారంలోనూ పలువరు టాలీవుడ్ సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి. ఇందులో అనూహ్యంగా స్టార్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి రావడం సంచలనంగా మారింది.

రాడిసన్ పబ్ డ్రగ్స్ కేసులో అరెస్టయిన నిందితుల వాంగ్మూలం ఆధారంగానే క్రిష్ పేరును పోలీసులు ఎఫ్ఐఆర్ లో చేర్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విచారణకు హాజరుకావాల్సిందిగా ఆదేశిస్తూ దర్శకుడికి నోటీసులు జారీ చేశారు. రాడిసన్ హోటల్ కు వెళ్లిన మాట వాస్తవమే అని అంగీకరించిన క్రిష్, పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తాను ఇప్పుడు విచారణకు హాజరుకాలేనంటూ సమాచారం అందించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ రాడిసన్ హోటల్ వ్యవహారంలో క్రిష్ ఈరోజు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. ప్రస్తుతం తాను ముంబైలో ఉన్న కారణంగా ఎంక్వైరీకి రాలేకపోతున్నానని, దీనికి రెండు రోజులు గడువు కావాలని దర్శకుడు పోలీసులను కోరారట. తప్పకుండా శుక్రవారం వ్యక్తిగతంగా తమ ముందు హాజరవుతానని సమాచారం అందించారట. మరోవైపు రాడిసన్ హోటల్ కేసులో నిందితురాలిగా ఉన్న యూట్యూబర్ లిషి గణేశ్ మిస్సింగ్ అంటూ వార్తలు వస్తున్నాయి. నిన్నటి నుంచి నటి అందుబాటులోకి రాకపోవడంతో, ఆమె సోదరి కుషిత ఆందోళన చెందుతూ పోలీసులకు ఇన్ఫార్మ్ చేసినట్లుగా వార్తలు పేర్కొంటున్నాయి. డ్రగ్స్ వ్యవహారంలో లిషిని విచారించేందుకు ఇప్పటికే పోలీసులు నోటీసులు పంపించగా.. ఇప్పుడు ఆమె కనిపించడం లేదంటూ వార్తలు రావడం హాట్ టాపిక్ గా మారింది.


రెండేళ్ల క్రితం ఉగాది రోజు రాత్ర రాడిసన్ పబ్ లో డ్రగ్స్ వినియోగిస్తున్నారని సమాచారం అందడంతో, పోలీసులు సోదాలు నిర్వహించి పలువురుని అదుపులోకి తీసుకున్న సంగతి అందరికి తెలిసిందే. ఆ సమయంలో మెగా డాటర్ నిహారిక కొణిదెలతో పాటు పలువురు టాలీవుడ్ ప్రము ఖులు కూడా అదే పబ్‌లో ఉండటం అప్పట్లో సంచలనంగా మారింది. మళ్లీ ఇన్నాళ్లకు డ్రగ్స్ కేసు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈసారి డైరెక్టర్ క్రిష్, నిర్మాత కేదార్ నాథ్, నటి లిషి గణేశ్ తో పాటుగా మరికొందరి పేర్లు బయటకు వచ్చాయి.

ఇప్పటికే డ్రగ్స్ సప్లయర్ సయ్యద్ అబ్బాస్ పై మాత్రం మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు మంజీరా గ్రూప్ అధినేత వివేకానంద్ ను అరెస్ట్ చేయగా, అతడికి కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. అలానే టాలీవుడ్ ప్రొడ్యూసర్ కేదార్ తో పాటు మరికొందరికి సొంత పూచికత్తుపై స్టేషన్ బెయిల్ ఇచ్చారు. ఈ క్రమంలో క్రిష్, లిషి గణేశ్ లను పోలీసులు విచారణ కోసం పిలిచినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో రాడిసన్ వ్యవహారంలో మరిన్ని విషయాలు వెల్లడికానున్నాయి.

సూర్య చిత్ర
శుక్రవారం1 మార్చి 2024

# 900 కోట్ల వసూళ్ల కథని వదిలేసిన రాజమౌళి

సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా కబీర్ ఖాన్ తెరెక్కించిన 'భజరంగ్ భాయిజాన్' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఏడేళ్ల క్రితం రిలీజ్ అయిన సినిమా అప్పట్లోనే 900 కోట్లకు పైగా వసూళ్లను సాధించి సల్మాన్ కెరీర్ లో భారీ వసూళ్ల చిత్రంగా రికార్డు స్రూఎష్టించింది. మరి ఈ సినిమా కథ అందించింది తెలుగు స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. సరిగ్గా అదే సమయంలో 'బాహుబలి' కథ కూడా ఆయనే అందించారు. ఈ రెండు సినిమాలు (బాహుబలి ది బిగినింగ్) ఒకే ఏడాది ఒకే నెలలో రిలీజ్ అయి సంచలనం స్రూఎష్టించా యి. మల్టీప్లెక్స్ ల్లో రెండు సినిమాల మధ్య నువ్వా? నేనా? అన్న రేంజ్ లో పోటీ కనిపించింది. కానీ అంతిమంగా బాహుబలిలే పై చేయి అయిందనుకోండి. అయితే భజిరంగ్ భాయిజాన్ కథని రాజమౌళి రిజెక్ట్ చేయడంతో బాలీవుడ్ కి వెళ్లింది. అవును ఈ మాట స్వయంగా విజయేంద్ర ప్రసాద్ చెప్పారు. సల్మాన్ ఖాన్కి కథ చెప్పడానికి ముందు విజయేంద్ర ప్రసాద్ రాజమౌళిని సంప్రదించి కథ కావాలా? అని అడిగారుట. ఆ విశేషాలు ఏంటో విజయేంద్ర ప్రసాద్ మాటల్లోనే 'నేను బజరంగీ భాయిజాన్ స్క్రిప్ట్ ని రాజమౌళికి చెప్పాలనుకున్నాప్పుడు అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. కథని ఉంచాలా? లేదా? అని అంటే అతను మరొకరికి ఇవ్వమని చెప్పాడు. తర్వాత బజరంగీ భాయిజాన్ విడుదలైనప్పుడు రాజమౌళి నా దగ్గరకు వచ్చి 'నువ్వు నన్ను తప్పు సమయంలో అడిగావు. అప్పుడు 'బాహుబలి' క్లైమాక్స్ షూటింగ్ విషయంలో చాలా టెన్షన్ లో ఉన్నాను. కాబట్టి తొందరపడి నో చెప్పాను. మీరు నన్ను కేవలం 10 రోజుల ముందు లేదా 10 రోజుల తర్వాత అడిగి ఉంటే నేను ఆ కథ తీసుకునేవాడిని అన్నాడు' అని తెలిపారు. కొన్ని కథలు కొందరికే రాసి పెట్టి ఉంటాయి. అలా కబీర్ ఖాన్-విజయేంద్ర ప్రసాద్ కాంబినేషన్ కుదిరింది. ప్రస్తుతం 'భజరంగ్ భాయిజాన్' సీక్వెల్ కూడా రెడీ అవు తోంది. దీనికి విజయేంద్ర ప్రసాద్ యధావిధిగా కథ అందిస్తున్నారు.



# ఆ సీక్వెల్ ఇప్పట్లో లేనట్లేనా?

గత ఏడాది భారీ విజయాన్ని సొంతం యానిమల్ సినిమాకు సీక్వెల్ గా యానిమల్ పార్క్ రాబోతున్నట్లు ఇప్పటికే దర్శకుడు సందీప్ వంగ ప్రకటించిన విషయం తెల్సిందే. యానిమల్ పార్క్ లో రణబీర్ కపూర్ మరింత వైల్డ్ గా కనిపించబోతున్నాడనే సమాచారంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఎప్పుడెప్పుడు యానిమల్ పార్క్ సినిమా వస్తుందా అంటూ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఒక ఇంట ర్వ్యూలో సందీప్ వంగ మాట్లాడుతూ యానిమల్ పార్క్ ఎప్పుడు మొదలు పెట్టేది చెప్పలేను అన్నాడు. ప్రస్తుతం తన దృష్టి అంతా కూడా స్పిరిట్ సినిమాపై ఉందని చెప్పు కొచ్చాడు. యానిమల్ పార్క్ సినిమాకు ఇప్పట్లో టైమ్ లేదు. త్వరలోనే స్పిరిట్ ని మొదలు పెట్టనున్నట్లు సందీప్ వంగా పేర్కొన్నాడు. ప్రభాస్ తో ఒక సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ కథని తీసుకుని స్పిరిట్ సినిమా రూపొందిస్తున్నట్లు దర్శకుడు సందీప్ వంగ తెలియజేశాడు. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న కల్కి మరియు రాజా సాబ్ సినిమాలు పూర్తి చేసి వెంటనే హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమాను చేయబోతున్నాడు. ఈ మూడు సినిమాలు పూర్తి అవ్వ డానికి ఈ ఏడాది చివరి వరకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. కనుక సందీప్ వంగ స్పిరిట్ సినిమా 2025 లో షురూ అయ్యే అవకాశాలు ఉన్నాయి. స్పిరిట్ సినిమా మొదలు పెట్టాలి అంటే ప్రభాస్ ఆ సినిమాలను ముగిం చాల్సి ఉంటుంది. కనుక దర్శకుడు సందీప్ వంగకి కావా ల్సినంత సమయం స్క్రిప్ట్ కోసం లభిస్తుంది. అయితే యానిమల్ పార్క్ రావడానికి చాలా ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉందని సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# అన్నీ వదిలి ఎటో వెళ్లిపోవాలనుందన్న స్టార్ డైరెక్టర్

తమిళ స్టార్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ తీవ్ర వ్యాఖ్యలు చేసారు. ఆయన తెరకెక్కించిన ధృవనక్షత్రం (ధృవనచ్చతిరం) చాలా కాలంగా రిలీజ్ కి నోచుకోక పెండింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. 24 నవంబర్ 2023న విడుదల కావాల్సిన 'ధృవఎవ నచ్చతిరమ్' మళ్లీ వాయిదా పడింది. ఇటీవలి ఇంటర్వ్యూలో, గౌతమ్ మాట్లాడుతూ.. ఈ చిత్రం ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేక సంవత్సరాలుగా రిలీజ్ కాకపోవడం కలచివేస్తోందని అన్నారు. గత ఏడాది నవంబర్లో విడుదలకు కొన్నిరోజుల ముందు గౌతమ్ మీనన్ ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయని.. ఈ చిత్రం కచ్చితంగా థియేటర్లలోకి వస్తుందని హామీ ఇచ్చారు. అయితే సమస్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మళ్లీ వాయిదా వేయాల్సి వచ్చింది. గత ఆరేళ్లుగా ఈ సినిమా అనేక వాయిదాలు పడుతూ వస్తోంది. ఇది తన హృాఎదయాన్ని కలచివేస్తోంది. స్థిరంగా మునిగిపోతున్న వేదనతో ఉన్నానని కూడా చెప్పాడు. ఇది హృాదయ విదారకంగా ఉంది. నాలో ఒక అశాంతి ఉంది. అది నిజంగా నా కుటుంబాన్ని ఆందోళనకు గురిచేసింది. నా పని గురించి ఎప్పుడూ చింతించని నా భార్య 20-25 రోజులు నాతో ఉండటాన్ని గమనించాను. ఎందుకంటే ఆమె నిజంగా (నాలో) ఏదో ఒత్తిడిని గమనించింది అని అన్నారు. తనకు ఎటో వెళ్లిపోవాలనుందని, అయితే కొత్త పెట్టుబడిదారులకు జవాబుదారీగా ఉండడం వల్ల అలా చేయలేదని చెప్పాడు. ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ల జాబితా లోకి వారిని చేర్చాల్సి వచ్చిందని.. అది పీడకలగా అనిపించిందని..



కానీ మరికొద్ది రోజుల్లో నా సినిమా (జాషువా) ప్రేక్షకుల ముందుకు వస్తుందని, అందుకోసం ఎదురు చూస్తున్నానని ఆయన అన్నారు. ప్రస్తుతం చిత్రీకరణలో ఉన్న 'జాషువా..' కంటే ముందే చియాన్ విక్రమ్ 'ధృవఎవ నచ్చతిరమ్' విడుదల చేయాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. వరుణ్ కమల్ కథానాయకుడిగా గౌతమ్ మీనన్ తెరకెక్కించిన 'జాషువా ఇమై పోల్ కాఖా' మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రంలో కృాఎష్ణ, రాహేయ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# జాన్వీకపూర్ లో ఇలాంటి కళ కూడా ఉంది?



అతిలోక సుందరి శ్రీదేవి తనయ గా సినిమాల్లోకి వచ్చిన జాన్వీ కపూర్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. వెనుక తండ్రి బోనీకపూర్ సూచనలు .... సలహాలు పాటిస్తూ కెరీర్‌లో బిజీ నాయికగా మారుతుంది. ఇప్పటికే బాలీవుడ్ లో సత్తా చాటింది. 'దేవర' సినిమాతో టాలీవుడ్ లోనూ లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఆ సినిమా రిలీజ్ కాక ముందే అమ్మడు తెలుగు అవకాశాలు ఒడిసిపట్టుకుంటుంది. ఆర్ సీ 16లో ఈ భామనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఇంకా చాలా అవకాశాలే అమ్మడి కోసం క్యూలో ఉన్నాయి. మమ్మీ ఇమేజ్‌తో అవకాశాలు వస్తున్నాయా? ప్రతిభ చూసి అవకా శాలిస్తున్నారా? బోనీ ప్రయ త్నాలతో సాధ్యమవుతుందా? అన్నది తెలియదుగానీ ఛాన్సులకైతే వెతుక్కునే పనిలేకుండా కెరీర్ లో ముందకు సాగిపోతుంది. ఇక జాన్వీ మంచి పెర్ఫార్మర్ అని చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే నటిగా సక్సెస్ అయింది. డాన్సు పరంగానూ నవ నాయిక ఏమీ తీసిపోదు. మరి ఇంకా అమ్మ డిలో అందనంగా ఉన్న క్వాలిటీస్ ఏంటి? అంటే కొత్తగా స్టాండప్ కమెడియన్ గానూ ట్రై చేసినట్లు తెలుస్తోంది. తాజాగా దానికి సంబంధించిన ఓ ప్రోమో వైరల్ అవుతుంది. 'లీప్- లాఫ్ లెర్న్' అంటూ నేడు ఓ వీడియో రిలీజ్ చేస్తుంది. ఇం దులో అమ్మడు స్టాండకప్ కమెడియన్‌గా నవ్వించే ప్రయత్నం చేసింది. అయితే ఈ ప్రయత్నం పట్ల తాను చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలిపింది. అమ్మడు తనలో ఉన్న దాగిన టైమింగ్ కామెడీని ఈ విధంగా బయటకు తేబోతుంది. ప్రోమో వరకూ ఒకే అనిపిస్తుంది. మరి మొత్తం వీడియో రిలీజ్ అయితే జాన్వీ ఎంత గొప్ప స్టాండప్ కమెడియన్ అన్నది తెలుస్తుంది. స్టాండప్ కమెడియన్ గా అమ్మడు ఇప్పటికే స్నేహితుల ముందు ప్రూవ్ చేసుకునే ఉంటుంది. కానీ నటిగా ప్రయాణం మొదలు పెట్టిన తర్వాత తనలో ఆ రేర్ క్వాలిటీ కూడా ఉందని ఇప్పుడే తెలుస్తుంది.

# భోజ్‌పురి ముఖ చిత్రం మారుస్తానంటున్న విలన్

రేసుగుర్రం విలన్ రవికిషన్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడే. భోజ్ పురి నటుడైన ఈయన తెలుగు, హిందీ భాషల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. భోజ్ పురిలో ఆయనకు మంచి క్రేజ్ ఉంది. అయితే భోజ్ పురి అనగానే అందరికీ అశ్లీలత మైండ్ లోకి వస్తుంది. అక్కడ కేవలం అడల్ట్ సినిమాలే చేస్తారని అనుకుంటారు. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందని అంటున్నారు రవికిషన్. భోజ్ పురి ఇండస్ట్రీ ముఖ చిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నించాను.. ఈ పరిశ్రమకు జాతీయ అవార్డ్ అందుకున్న వ్యక్తిగా ఆ మార్పు కోసం చూస్తున్నాను కానీ తాను ఇంత ప్రయత్నిస్తుంటే ఇక్కడ ఆల్బమ్ సాంగ్స్, ప్రైవేట్ సాంగ్స్ ఇండస్ట్రీ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నాయని అన్నారు రవికిషన్.



తాను రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత దాని గురించి పెద్దగా పట్టించుకోలేదు. అయితే ప్రస్తుతం భోజ్ పురి లో మహాదేవ్ కా గోరఖ్ పూర్ సినిమా చేస్తున్నా. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తుంది. ఈ సినిమాతో అందరి ఆలోచనలు మారిపోతాయని అంటున్నారు రవి కిషన్. నా జూనియర్లు కూడా కొత్త సినిమాలు తీసేందుకు ముందుకు వస్తారని.. చీప్ సన్నివేశాలు.. అసభ్యకర మాటలు.. చెత్త పాటలు లేకుండా మంచి సినిమాలు చేస్తారని అన్నారు.

గత కొన్నేళ్లలోనే తెలుగు సినిమా ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకుంది. ఈ విషయంలో రాజమౌళి సలహాలు తీసుకోవాలి. బాహుబలి 1, 2, అలానే పుష్ప సినిమా చేసిన సుకుమార్ వారి సినిమాలతో టాలీవుడ్ క్రేజ్ ని ఎంతో ఎత్తుకు తీసుకెళ్లారు. ఈ విషయంలో భోజ్ పురి ఇండస్ట్రీ రాజమౌళి నుంచి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు రవికిషన్.


రాజ్ కుమార్ బర్జాత్యా, యష్ చోప్రా లాంటి వారు ఎంతో అందమైన సినిమాలు చేస్తారు. వారి సినిమాల్లో వల్గారిటీ ఉండదు. భోజ్ పురి సినిమా ఆ అసభ్యతను చూపించడం మానేయాలని అన్నారు రవికిషన్. రైటర్స్ కు మంచి పారితోషికం ఇవ్వాలి. హీరోలకు ఎక్కువ బడ్జెట్ పెట్టి రచయితలకు, టెక్నిషియన్లకు తక్కువ ఇవ్వకూడదని అన్నారు.

తెలుగు, మలయాళ పరిశ్రమలో కూడా చీప్ సినిమాలు తీస్తున్నారన్న విమర్శలు ఎప్పుడో ఒకసారి వినిపించే ఉంటాయి. వారు దాన్నుంచి ఎలా బయటపడ్డారు..? ఎలా అగ్రగామిగా నిలిచారు అన్నది మనం నేర్చుకోవాలని రవికిషన్ అన్నారు. భోజ్ పురి ఇండస్ట్రీ ముఖాన్ని మార్చేందుకు తాను ప్రయత్నిస్తున్నానని రవికిషన్ అన్నారు. ప్రస్తుతం ఆయన నటించిన మామ్లా లీగల్ హై వెబ్ సీరీస్ మార్చి 1న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అవుతుంది.









కలియుగ పట్నం



ఫోటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED



నేహామాలిక్